మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 17 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8

కూలిన హెచ్.ఎల్.సి వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ

కనేకల్ సెప్టెంబర్ 16 మనంన్యూస్ : ఇటీవల కూలిన హెచ్ఎల్సి వంతెనను రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హెచ్. ఎల్.సి.అధికారులు డి ఈ.,జె.ఈ.అల్తాఫ్,తెదేపా నాయకులతో కలిసి సోమవారం సందర్శించి పరిశీలించారు.అనంతరం ప్రత్యామ్నాయ రోడ్డు నందు ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, ప్రమాదాలు జరగకుండా

మిగతా3లో

ఎంజెపి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

పెనుకొండ సెప్టెంబర్ 16 మనంన్యూస్ : స్థానిక పట్టణంలోని మంత్రి కార్యాలయం నందు సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే యూనియన్ ఉద్యోగ సంఘాల నాయకులు బీసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంజెపి వారి సర్వీస్ పదోన్నతుల గురించి, పదవి విరమణ వయసు పెంపు గురించి ఎదుర్కొంటు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యల మీద సానుకూలంగా స్పందించి త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని తెలియజేశారు.

జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయండి

✦ చిన్న పిల్లల కోసం అంబులెన్స్ సౌకర్యం కల్పించండి

✦ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు పరిటాల సునీత విజ్ఞప్తి

✦ ప్రైవేటు అసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న పరిటాల సునీత

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల క్యాన్సర్ బాధితులు ఎక్కువగా కనిపిస్తున్నారని.. వారి కోసం ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసుపత్రిని కేటాయించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రే ఎస్.వి.ఆర్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకల్లో సునీత పాల్గొన్నారు. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజల అనారోగ్యం దృష్ట్యా ప్రభుత్వ ఆసుపాత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల సేవలు కూడా అవసరం అన్నారు.అయితేప్రైవేటు ఆసుపత్రుల వారు వ్యాపార కోణంలో కాకుండా ప్రజలకు సేవ చేస్తున్నామన్న భావంతోఉండాలనిసూచించారు. మరోవైపు ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా క్యాన్సర్ బాధితులు కనిపిస్తున్నారని.. ఇలాంటి వారు మెరుగైన వైద్యం కోసం మహా నగరాలకు వెళ్లాలంటే చాలా ఖర్చు భరించాల్సివస్తోందన్నారు.అందుకేజిల్లాకు ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసుపత్రిని కేటాయిం చాలని మంత్రి సత్యకుమార్ ను కోరారు. మరోవైపు చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం కోసం బెంగళూరు, హైదరాబాద్ వెళ్లాలంటేసరిఅయినవైద్యపరికరాలు ఉన్న అంబులెన్స్ లు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వమే అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా సానుకూలంగా స్పందించారు.

ఖాజా గరీబ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

పెనుకొండ సెప్టెంబర్ 16 మనం న్యూస్ : మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా సోమవారం పెనుకొండ పట్టణంలోని కుమ్మరదొడ్డిలో ఖాజా గరీబ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 150 మంది పేదలకు ఆహారపు నిత్యవసర సరుకుల కీట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి భర్త సీనియర్ తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొని మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి కాజా గరీబ్ నవాజ్ వెల్ఫేర్ సొసైటీవారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆయన అభినందించారు. ముస్లింల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అలాగే మహమ్మద్ ప్రవక్త చేసినటువంటి శాంతి సౌభ్రాతత్వం, దానధర్మాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు...

పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

మహమ్మద్ ప్రవక్త జయంతి పర్వదినాన్ని, సోమవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలు కనేకల్ పట్టణంలో ముర్షాద్ పీరా ఖాద్రి, వహబ్ ఖాద్రి, నేమ్ తుల్లా ఖాద్రీ, అలాగే ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు మండల కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త సందేశాన్ని చాటుతూ భక్తితో మదీనా మజీద్ నుండి బస్టాండ్ మీదుగా దివాన్ పీరా దర్గా ర్యాలీ నిర్వహించారు.

కణేకల్ సెప్టెంబర్ 16 మనం న్యూస్ : ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన దర్గా సభలో పాల్గొన్నారు. ముస్లిం పెద్దల నేతృత్వంలో ఆయనకు పూలమాలతో సాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ అనంత కరుణామయుడైన అల్లాహ్ సర్వ మానవాళి శ్రేయస్సు శాంతిని నెలకొల్పడం కోసం ఆఖరి మహమ్మద్ ప్రవక్తను ఎన్నుకున్నట్లు అంతిమ (దైవ గ్రంథం), పవిత్ర ఖురాన్ లో చెప్పబడి ఉందని పేర్కొన్నారు. కాబట్టి మహమ్మద్ ప్రవక్త చూపిన అడుగుజాడల్లో ప్రతి ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త చెప్పిన మార్గంలో ప్రయాణిస్తే తిరుగులేని విజయాన్ని సాధిస్తారన్నారు. ప్రతి ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటూ, ఆయన సందేశాలను ముందు రాబోవు తరాల యువకులకు చాటుతూ, ఆయన మార్గంలో నడవాలని చెప్పడానికి నేటి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అయితే కనేకల్ పట్టణంలో హిందూ ముస్లిం భాయి భాయి, అంటూ మతాలను కులాలను పక్కనపెట్టి అన్నా, మామ, తమ్ముళ్ళ గా ఆప్యాయంగా పలకరించుకుంటూ అందరూ కలిసి ఇలాంటి పర్వదినాన ఇతర మతాలకు చెందిన వారితో కలిసి కూడా ఇక్కడ ముస్లిం సోదరులు పండుగలను జరుపుకుంటారని పేర్కొన్నారు. అనంతరం తెదేపా నాయకుడు షేక్ ఫక్రుద్దీన్ నివాసంలో పార్టీ నాయకులతో కలిసి విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర సోదరీమణులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవా వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

బొమ్మనహాల్ సెప్టెంబర్ 16 మనంన్యూస్ : మండల కేంద్రంలో అంబేద్కర్ సేవా వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కాలవ శ్రీనివాసులును ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆ సేవా సంస్థ సభ్యులు సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 19వ తేదీన గురువారం మండల కేంద్రంలోని తుంగభద్ర మహిళా సమైక్య (వెలుగు కార్యాలయం నందు) నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరం నందు గుండె నొప్పి, చాతి నొప్పి,గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలవడం, చాతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు, చెమటలు పట్టడం వంటి వ్యాధులకు మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి అనంతపురం వారి వైద్యులచే నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. పూర్తి సమాచారం కొరకు సంప్రదించండి: 70130 34211, 93 47699246,8340947407 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

నేడే మడకశిరలో గణేష్ ప్రతిమలు నిమజ్జనం

– ప్రశాంత వాతావరణంలో సజావుగా ఊరేగింపు చేపట్టాలి – రూరల్ అర్బన్ సిఐలు రాజ్ కుమార్,రామారావులు

మడకశిర, సెప్టెంబర్ 16,మనంన్యూస్: నేడు మంగళవారం మడకశిర పట్టణంలో గణేష్ ప్రతి మలు నిమజ్జనం నిర్వహించనున్నట్లు వినాయక సేవా సమితి కమిటీ నిర్వాహకులు తెలిపారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా మడకశిర పట్టణంలో వివిధ చోట్ల ప్రతిష్ఠించిన గణేష్ ప్రతిమలను ఊరేగింపుగా మడకశిర చెరువులో నిమజ్జనం చేసేందుకు నగరపంచాయతీ కమిషనర్ రంగస్వామి, ఎఇ మురళిధర్, సిబ్బంది అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ ఎ. రాజ్ కుమార్, అర్బన్‌సిఐఎం.రామారావులుమాట్లాడుతూ పట్టణంలోని వివిధ చోట్ల ప్రతిష్టించిన గణేష్ ప్రతిమలను నిర్వాహకులు ఊరేగింపుగా ఒకరికిఒకరు పోటీ పడకుండా సమన్వయంతో కలసికట్టుగా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలకు అవకాశం లేకుండా మడకశిర చెరువులో ఒకేచోట నిమజ్జన నిర్వహించాలన్నారు.వినాయక

ప్రతిమల నిమజ్జనం శోభయాత్రను మధ్యాహ్నం 12గంటల నుంచి చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలోశాంతియుతంగా,ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తూ ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా పర్యాటక అధికారి కె.జయకుమార్ బాబు

అనంతపురం సెప్టెంబర్16 మనం న్యూస్ : పర్యాటక రంగం పురోగతిని పురిగొల్పడంలో ప్రతిభ కనబర్చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి పర్యాటక అవార్డులను అందజేయనున్నట్లు జిల్లా పర్యాటక అధికారి కమతం జయకుమార్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 27న అవార్డులు అందజేసేం దుకు వీలుగా 2023-2024 సంవత్సరానికి అవార్డులు పొందడానికి అర్హులైన పర్యాటక, సంబధిత రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏటా మాదిరి గానే ఈ ఏడాది మొత్తం 38 విభాగాల నుండి 41 అవార్డులకు దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. దరఖాస్తులు, వివరాలను ఏపీ టూరిజం వెబ్ సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసిన తర్వాత ఏపీ టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ అడ్రస్‌కు ఈ నెల 22లోగా పంపుకోవాలన్నారు.ఉత్తమ హోటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్) ఉత్తమ బడ్జెట్ హోటల్, బెస్ట్ వే సైడ్ అమెనీటీస్ , ఉత్తమ హరిత హోటల్ , ఉత్తమ పర్యావరణ అనుకూల హోటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హోటల్ లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్ - అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ ఛెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్ - ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్ట్ డెస్టినేషన్ యొక్క ఉత్తమ పౌర నిర్వహణ(పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు)దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆంధ్ర ప్రదేశ్ లో పర్యాటకానికి ప్రోత్సహించే ఉత్తమ జిల్లా కలెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషను, సినిమా షూటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు యొక్క ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోటింగ్), లాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్ బౌండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్),లు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంత్యంత వినూత్నమైన ఇన్ బౌండ్ టూర్ ఆపరేటర్(దేశీయ) టూరిజంను ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్య సంస్థ, రచన ప్రచురణలో శ్రేష్ఠత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజం పై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కాలేటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత విన్యూత్న వినియోగం ఉత్తమ టూరిజం వెబ్ సైట్ పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్ర ప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఏపీ టూరిజం ని ప్రోత్సహించే బ్లాగర్, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ విభాగాలకు అవార్డులు అందచేయనున్నట్లు జిల్లా పర్యాటక అధికారి కమతం జయకుమార్ బాబు తెలిపారు.

పేదవాడి ఆకలి తీర్చడమే మా లక్ష్యం..

18న అనంతలో మూడు అన్నా క్యాంటీన్‌లు ప్రారంభం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం సెప్టెంబర్ 16
మనం న్యూస్ ప్రతినిధి:

వైసీపీ ప్రభుత్వ హయాంలో అనంతపురం నగరంలో మూసివేయబడిన అన్నా క్యాంటీన్లను తాను తిరిగి తెరవబోతున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 18న నగరంలో మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. పాతూరు లోని గుత్తి రోడ్డులో ఒక అన్న క్యాంటీన్, రైల్వే స్టేషన్ వద్ద మరొకటి, బళ్లారి బైపాస్‌లో ఒక క్యాంటీన్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే అన్నా క్యాంటీన్లకు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యా యన్నారు.పట్టణ ప్రాంతంలో ఉన్నప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే అన్నాక్యాంటీన్ ఉద్దేశమన్నారు.నగరానికి గ్రామీణ ప్రాంతాల నుంచి చాలామంది కూలీలు వస్తుంటారని, అలాగే ఎక్కువమంది ఆకలితో ఇబ్బంది పడుతుంటారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఐదు రూపాయలకే వారికి నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో ఈ క్యాంటీన్లను గత టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అయితే వైసిపి కక్ష సాధింపు చర్యలతో టిడిపికి మంచి పేరు రాకూడదని ఆ క్యాంటీన్లను రద్దు చేశారన్నారు. అప్పుడు నిర్మించిన అన్న క్యాంటీన్ల భవనాలను శిథిలావస్థకు చేర్చారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్ లు ప్రారంభిస్తామని తమ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగిందన్నారు. అప్పుడు ఇచ్చిన హామీ మేరకు తెలుగుదేశం కూటమి అధికారం లోకి రాగానే అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు.ఈనెల 18న మూడు క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అవసరం ఉన్న చోట అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

హెచ్ఎల్సి కాలువలో మృతదేహం లభ్యం

బొమ్మనహాల్ సెప్టెంబర్ 16
మనంన్యూస్ :

మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామంలో గత రెండు రోజుల క్రితం హెచ్ ఎల్ సి కాలువలో నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన రాజ్ కుమార్ గల్లంత్తై, సోమవారం కనేకల్ మండల పరిధిలోని గెనిగేర క్రాస్ వద్ద హెచ్ఎల్సి కాలువలో శవం లభ్యమైంది. విషయం తెలుసుకున్న బొమ్మనహాళ్ స్థానిక ఎస్సై నబి రసూల్ అక్కడికి హుటా హుటిన చేరుకుని రెండు రోజుల క్రితం గల్లంతయిన రాజ్ కుమార్ మృతదేహంగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు. రాజ్ కుమార్ కుమారుడు వినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,పోస్టుమార్టం నిమిత్తం కనేకల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు స్థానిక ఎస్సై నబి రసూల్ ప్రకటన ద్వారా తెలిపారు.

కదిరి డిఎస్పీగా శివ నారాయణస్వామి బాధ్యతలు స్వీకరణ

కదిరి సెప్టెంబర్ 16 మనంన్యూస్: కదిరి డి.యస్.పి.గా శివ నారాయణ స్వామి సోమవారం కదిరి డిఎస్పీ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదిరి పట్టణంలో ట్రాఫిక్ మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు

డిగ్రీ కళాశాల విద్యార్థుల విరాళం

మంత్రి సత్యకుమార్‌కు చెక్కు అందజేత

ధర్మవరం సెప్టెంబర్ 16 మనంన్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం పట్టణంలోని సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు రు.50వేల చెక్కును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు అందజేశారు. కళాశాల కరెస్పాండెంట్ చెక్కును మంత్రికి అంద జేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌ను సత్కరించిన సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి

ధర్మవరం సెప్టెంబర్ 16 మనంన్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ జన్మదిన సందర్భంగా సోమవారం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మంత్రి సత్యకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిశాలువాతో సన్మానించారు. ఆయనకు బర్త్ డే కేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, చెరుకూరి గంగులయ్య, ఆర్‌హెచ్‌పి నాగేంద్ర, వినయ్, సాయి, స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ...విశిష్టత

మనంలో చిన్న కథనం

Eid-e-Milad-Un-Nabi 2024

గోరంట్ల సెప్టెంబర్ 16 మనంన్యూస్ : అనంత కరుణామయుడైన అల్లాహ్... సర్వ మానవాళి శ్రేయస్సు, శాంతిని నెలకొల్పడం కోసం ఆఖరి ప్రవక్తగా మహమ్మద్‌ను ఎన్నుకున్నట్టు అంతిమ దైవ గ్రంథం పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో చెప్పబడింది.మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్–ఉన్–నబీగా ముస్లింలు జరుపుకుంటారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం.. మూడో నెల రబీ–అల్–అవ్వల్‌లో పౌర్ణమి ముందురోజు మహ్మద్ ప్రవక్త జన్మించినట్టుభావిస్తారు. అనంత కరుణామయుడైన అల్లాహ్... సర్వమానవాళి శ్రేయస్సు, శాంతిని నెలకొల్పడం కోసం ఆఖరి ప్రవక్తగా మహమ్మద్‌ను ఎన్నుకున్నట్టు అంతిమ దైవ గ్రంథం పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో చెప్పబడింది. విశ్వ ప్రవక్త మహమ్మద్ కేవలం ముస్లింల కోసం కాదని సర్వ కోటి జీవరాశులకు ఈ విశ్వానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని అందులో తెలిపారు. విశ్వ ప్రవక్త తాను స్వతహాగా ఏదీ తెలియజేయరు. తాను అల్లాహ్ ద్వారా ఏది వినేవారే అదే తెలిపేవారు. దీనికి సాక్ష్యంగా అనేక దైవ గ్రంథాల్లో ముందుగానే వివరించారు. మరో సాక్ష్యం ఏంటంటే మహమ్మద్ ప్రవక్త (ఉమ్మి) అక్షరాస్యత తెలియని వారు. ఇది అల్లాహ్ తహ లా మహిమ పవిత్ర ఖురాన్‌ను దైవవాణి రూపంలో ప్రవక్తను అవతరింపజేసి తన శక్తిని సర్వ మానవాళికి తెలియజేశారు. అందుకే విశ్వ ప్రవక్త ప్రవచనాలు సర్వమానవాళి జీవన శైలికి హితోపదేశాలు అయ్యాయి. అల్లాహ్‌కు అత్యం ప్రీతి పాత్రులైన మహమ్మద్ (సఅస) ఇస్లాం క్యాలెండర్‌లోని మూడో నెల రబీవుల్ అవ్వల్ 12వ తేదీ సోమవారం, హిందువుల క్యాలెండర్ విక్రమాదిత్య శకం 628 జ్యేష్టశుద్ధ 9వ తేదీ సోమవారం, 570 సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీ గ్రెగేరియన్ క్యాలెండర్ (క్రిస్టియన్) ప్రకారం జన్మించారని తెలపబడి ఉంది. మక్కా పెద్ద అయిన అబ్దుల్ మత్తలబు కుమారుడు అబుద్దాలా అమీనాలకు జన్మించారు. మహమ్మద్ (ప్రవక్త) సోమవారం నాడు సూర్యోదయానికి, వేకువ జామున మధ్య జన్మించినట్లు, ఆయనకు 40వ ఏట ప్రవక్త పదవి వరించిందని తెలపబడింది. ఏకోపాసన, మానవులంతా ఒక్కటేనని తారతమ్యాలు లేవని అంతా అల్లాహ్ దాసులేనని ప్రబోదించారు. శాంతి, సహజీవనం, దానం, దైవభీతితో మెలగాలని బోధించారు. ప్రపంచ మంతటా ఆయనపుట్టిన రోజును పండుగలా చేసుకుంటారు. ఆయన జయంతి వేడుకలను "మిలాద్ – ఉన్ – నబీ" అని అరబ్బీలో అంటారు. ఇస్లాం సంప్రదాయం ప్రకారం పుట్టిన రోజు, పెళ్ళి రోజులను వేడుకలుగా జరుపుకోకూడదు. కానీ భారత దేశంలో మాత్రం ప్రవక్త పుట్టిన రోజున ఆయననుస్మరించుకుంటూప్రార్థనలు నిర్వహిస్తారు. దేశంలోని ముస్లింలు తమ పండుగలను ఇస్లాం క్యాలెండర్‌ను అనుసరించే జరుపుకుంటారు. అయితే, ప్రత్యేక పండగలతోపాటు దర్గాలలోని మతపెద్దల పుట్టిన రోజు లేదా వారి వర్ధంతిని ఘనంగా జరుపుకునే ఆచారం ఉంది.ఈ రోజున ముస్లింలు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి, మత ప్రవక్త ముహమ్మద్‌ను స్మరించుకుని ఆయన చూపినమార్గంలోనడుస్తామనిసంకల్పం చేసుకుంటారు.ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రపంచం శాంతి సౌభాగ్యాలతో తులతూగాలని ప్రతి ముస్లిం ప్రార్థించడం గమనార్హం. మిలాద్ – ఉన్ – నబీ కడపజిల్లాలో బార్మినెలగా ప్రసిద్ధి చెందింది. ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా రాత్రిళ్లు ఆధ్యాత్మిక సభలు,నాతియాకలామ్(ప్రవక్త కీర్తనలు) నిర్వహిస్తారు. వేకువ జామున నమాజ్ తర్వాత బార్మి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ జిల్లాలో ముస్లింలతో పాటు హిందువులు కూడా ఎంతో పవిత్రంగా బార్మి అన్నదానాలు నిర్వహించడం ప్రత్యేకత. ఇది మత సామరస్యానికి నిదర్శనం.

14వ వార్డులో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 16, మనంన్యూస్ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సడ్లపల్లి కృష్టప్ప అధ్య క్షతన స్థానిక 14వ వార్డు నందు భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మొర్చ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, హిందూపురంఅసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకొకసారి ప్రాథమిక సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. వార్డు ప్రజలతో భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేరాలని విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా 117 మంది వార్డు ప్రజలు భారతీయ జనతా పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలు మరియు దేశ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంజన్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ నగర అధ్యక్షులు శంకర్, లేపాక్షి మండల మాజీ అధ్యక్షులు బద్రి , కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ నాగార్జున రెడ్డి, శేఖర్, శ్రీనివాసులు, నాగరాజు, మూర్తి, మంజునాథ్, వెంకటేశు, బూత్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

కూలిన హెచ్.ఎల్.సి వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ

వీలైతే గ్రావెల్‌ను వేయించి ప్రయాణికులు సురక్షితంగా వారి గమ్యానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గతంలో ముందస్తుగా నిర్మించిన వంతెన 60 శాతం నిర్మాణంలో ఉన్నది, కాబట్టి దానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నత స్థాయి అధికారులకు నివేదికలను పంపించాలని హెచ్ఎల్సిఅధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి

– మహ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

– పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని దగ్గుపాటి సూచన

అనంతపురం సెప్టెంబర్ 16 మనంన్యూస్ ప్రతినిధి : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటిలకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ప్రపంచ శాంతి స్థాపన కోసం మహమ్మద్‌ను చివరి ప్రవక్తగా నియమించాడని ముస్లింలు భావిస్తారన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మికచింతన,దాతృత్వం,ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచ మంతావెల్లివిరియాలనిఆయనఆకాంక్షించారు.ముస్లింమైనార్టీ ప్రజల సామాజిక ఆర్థిక ఆధ్యాత్మిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తో ందన్నారు. సోమవారంనిర్వహించేర్యాలీలనుప్రశాంతంగాజరుపుకోవాలనిఅయనవిజ్ఞప్తి చేశారు. పోలీసు వారు సూచించిన విధంగా శాంతియుతంగా మహమ్మద్ ప్రవక్తను కీర్తిస్తూ పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

పిచ్చి మొక్కలతో అంగన్వాడీ సెంటర్లు...

తమ పిల్లలకు రక్షణ కల్పించాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



సింగనమల సెప్టెంబర్ 16 మనంన్యూస్ : అనంతపురం జిల్లా సింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామం నందు అంగనవాడి 1,2 కలిగి ఉన్న సెంటర్లలో విపరీతమైన గడ్డి కంప చెట్లు పిచ్చి మొక్కలు ఉన్నాయి. ఈ అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలు మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్నవారు ఈ సెంటర్లకు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ అంగనవాడి సెంటర్లో చుట్టూ పిచ్చి మొక్కలు ఉండడం వల్ల విషపూరితమైన సర్పాలు, తేలు లాంటివి ఉంటాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంగనవాడి సెంటర్లలో ఇలాగే ఉంటే భవిష్యత్తులో మురుగున పడే అవకాశం ఉన్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున మండల అధికారులు వెంటనే స్పందించి అంగనవాడి సెంటర్లను తనిఖీ చేసి తమ పిల్లలకు రక్షణ కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర, సెప్టెంబర్ 16, మనంన్యూస్: రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు.ధర్మవరం పట్టణం లోని మంత్రికార్యాలయంలో సోమవారం మంత్రి సత్య కుమార్ ను ఎమ్మెల్యే రాజు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి పూలబొకేనందించి హృదయ పూర్వక ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియయజేసారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దినదినఅభివృద్ధి చెందుతూనిండునూరేళ్లుఆనందంగావర్ధిల్లాలని ఆయన దేవుడిని ప్రార్థించారు.

మత సామరస్యానికి నిదర్శనం మిలాద్ ఉన్ నబీ

– ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్న ముస్లీం పిల్లల ప్రదర్శన

మడకశిర, సెప్టెంబర్ 16,మనంన్యూస్: మతసమరష్యానికినిదర్శనంగా జరుపుకునే ప్రవక్త జన్మదినవేడుకలు సందర్భంగా సోమవారం మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం, అగళి, రొళ్ల, గుడిబండ, మడకశిర మం డలాల్లో సోమవారం మిలాద్ – ఉన్ – నభీ పర్వ దినం సందర్భంగా ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఉదయం మసీదులలో ప్రత్యేక ప్రార్తనలు జరిపి మడకశిర పట్టణంతో పాటు, నాలుగు మండలాల్లో ఊరేగింపుగా వెళ్లి ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి అన్నివర్గాల ప్రజలకు మీలాద్ ఉన్ నభీ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా అమరాపురంలో పట్టణంలో ముస్లీం పిల్లలు నినాదాలు చేస్తూ జెండా పట్టుకుని చేపట్టిన ఊరేగి ంపు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. హిందూముస్లీంలు బాయిబాయి అంటూ ఒకరికినొకరు కౌగిలించుకుంటూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మసీద్‌ముత్వలీలు,ముస్లీంపెద్దలు,ముస్లీంసోదరులు, యువకులు పాల్గొన్నారు.

క్రీడలతోనే శారీరక మానసిక ఆరోగ్యం

గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలి - క్రీడల కోసం ఆర్డిటి చేస్తున్న కృషి అభినందనీయం - రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్

RAGHAVENDRA TEXTILES

ATAL BIHARI VAJPAYEE CRICKET TOURNAMENT 2024
RUNNERS
50,000
FIFTY THOUSAND

ధర్మవరం సెప్టెంబర్ 16 మనంన్యూస్ : క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరంలో జరుగుతున్న అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ హాజరయ్యారు. ఫైనల్స్ మ్యాచుల్లో స్టార్ 11 టీం, ఇండియన్ 11 కేటీసీ జట్లు పాల్గొనగా స్టార్ 11 టీం, మీద ఇ 11 కేటీసీ టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. టోర్నమెంట్ విన్నర్స్, రన్నర్స్ కు మంత్రి సత్య కుమార్, ఆర్డిటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ లు లక్ష రూపాయల చెక్కు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం చక్కటి అవకాశాలు కల్పిస్తుందన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లాలో ఆర్డీటీ సంస్థ క్రీడల కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఎంతో మందినైపుణ్యంఉన్నక్రీడాకారులనుఆర్డిటిసంస్థవారు వెలుగులోకి తీసుకొచ్చారని చెప్పారు. అనంతపురంలో దులీప్ ట్రోఫీ లాంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయంటే అది ఆర్డిటి కృషి యేనని పేర్కొన్నారు. అటల్ బిహారి వాజపాయ్ టోర్నమెంట్ మ్యాచుల్లో తన ప్రతిభను చూపిన ఇండియన్ 11 కేటీసీ టీంగణేష్రాయ్కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు, బెస్ట్ బౌలర్ దక్కింది, మేడాపురం టీం నరేష్ కి ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్, ఎగ్ రైస్ టీం భరత్ టోర్నీలో బెస్ట్ బ్యాటర్ దక్కింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంచో ఫెర్రర్, మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, డి చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, ఎర్రజోడు లోకేష్, జింక చంద్ర, సాకే ఓబ్లేస్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా పాతిరెడ్డి

డి. హీరేహాల్ సెప్టెంబర్ 16 మనంన్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా అనంతపురం జిల్లా నుండి జి. పాతిరెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఇందుకు కొంత మంది ఈ ఎంపికపై విమర్శిస్తూ జిల్లా శాఖ పేరుతో పత్రికా ప్రకటనలో వచ్చిన దానిని ఖండిస్తున్నట్టు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర సబ్ కమిటీలో ఖాళీ అయిన పదవుల భర్తీ పూర్తిగా రాష్ట్ర సంఘం నిర్ణయం లోనే జరుగుతుందని, రాష్ట్ర కార్యవర్గంలో ఈ ఎంపిక జరుగుతుంది, ఇందుకు జిల్లా శాఖల ప్రతిపాదన అవసరం లేదని అన్నారు. నియమ నిబంధనల నియమావళిలో స్పష్టంగా పొందుపరిచి ఉందని, కాబట్టి సదరు విషయంపై రాష్ట్ర సంఘం జిల్లాకు చెప్పినప్పటికీ జిల్లా శాఖ రెండు పేర్లను రాష్ట్ర సంఘానికి పంపించినదనిఆయనతెలిపారు. రాష్ట్ర సంఘంఅత్యంతప్రజాస్వామ్య యుతంగా జిపాతిరెడ్డిని రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసుకున్నది. ఈ ఎంపికలు 24 మంది కార్యవర్గ సభ్యుల్లో 18 మంది పాతిరెడ్డి పేరుతో పెట్టిన ప్రతిపాదన ఆమోదించారని స్పష్టం చేశారు. మిగిలిన ఆరుగురు ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించమని మాత్రమే సూచించడం గమనర్హం. సంఘం నియమ నిబంధనను అతిక్రమించి అంతర్గత విషయాలుబహిరంగచర్చకు పెట్టడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. రాష్ట్ర సంఘం జి.పాతిరెడ్డిని ఎంపికను నియమ నిబంధనల ప్రకారం ఏపీ టీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి. మోహన్ రెడ్డి తెలియజేశారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

– రాష్ట్ర మంత్రి సవితమ్మ,ఎంపీ బి.కె పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

పుట్టపర్తి సెప్టెంబర్ 16 మనంన్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,ధర్మవరం నియోజకవర్గం బిజెపి ఏమ్మెల్యే సత్య కుమార్ జన్మదిన సందర్భంగా పలువురు ఎన్డీఏ కూటమి రాజకీయ నాయకులు, సత్య కుమార్ అభిమానులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పూల మొక్కలతో, పూల బొకేలతో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించికేకుతినిపించిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ ఎంపీపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్, జిల్లా టిడిపి కార్యదర్శి సా మకోటి ఆదినారాయణ, బిజెపి టిడిపి జనసేన నాయకులు,కార్యకర్తలు రాష్ట్ర మంత్రి సత్య కుమార్కు శుభాకాంక్షలు తెలిపారు.

వరద బాధితుల సహాయార్థం జయశ్రీ దంపతులు రు.2 లక్షలు విరాళం

ధర్మవరం సెప్టెంబర్ 16 మనంన్యూస్: విజయవాడలో వరద బాధితుల సహాయార్థం పట్టణానికి చెందిన చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, ఆమె భర్త రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు రు.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాతలు జయశ్రీ నరసింహులు మాట్లాడుతూ తమ గ్రీన్ కో అండ్ కంపెనీ ద్వారా ఇటీవలే ఐదు కోట్లు రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందజేయడం జరిగిందన్నారు. నేడు తిరిగి మరో రు. 2లక్షలు రాష్ట్ర మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ కు అందిస్తున్నామన్నారు. మంత్రి జన్మదినం సందర్భంగా తాను సత్య కుమార్ చిత్రాన్ని గీసి జన్మదిన కానుకగా ఆయనకు చిత్రపటాన్ని అందించడం జరిగిందని జయశ్రీ తెలిపారు.

రోగులకు దుప్పట్లు పంపిణీ

పెనుకొండ సెప్టెంబర్ 16 మనంన్యూస్ : పెనుకొండ బిజెపి సభ్యత నమోదు ఇంచార్జ్ డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి బయట డాక్టర్ గోపీనాథ్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి రోగులకు దుప్పట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరింపజేసి ప్రజలందరికీ వేగవంతమైన ఆరోగ్య సేవలకు అందించడానికి పెనుకొండ బిజెపి నాయకులు అందరూ కూడా కృషి చేస్తామని తెలియజేశారు. ధర్మవరం ఎమ్మెల్యేఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రామాంజనేయులు, హనుమంతు,హరీష్,మధు, మురళి, ముత్యాలమ్మ, మమత, సుభద్రమ్మ, గంగమ్మ,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు
కార్యక్రమం
2024
88 00 00 2024

కళ్యాణదుర్గం సెప్టెంబర్ 16 మనంన్యూస్ :
కళ్యాణదుర్గం పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద టెంటు వేసి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు కావున కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మోడీ అభిమానులు జాతీయవాదులు దేశభక్తులు బిజెపి సభ్యత్వం తీసుకుని బలమైన బిజెపి బలమైన భారత్కు పునాదులు వేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కళ్యాణ్ దుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజ్ పట్టణ అధ్యక్షులు కే రామకృష్ణ సీనియర్ నాయకులు సునీల్ కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

శ్రీ సత్య సాయి సేవా సమితి, పీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

– ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైద్య పరీక్షలు

గోరంట్ల సెప్టెంబర్ 16 మనంన్యూస్ : మండల పరిధిలోని పుట్టగుండ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీ సత్య సాయి సేవాసమితి, సభ్యులు,సమాజ సేవకులు డాక్టర్ వెంకట శివారెడ్డి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పీస్ వెల్ఫేర్ సొసైటీ , డాక్టర్ల బృందం డాక్టర్ బొగ్గు సురేష్ డాక్టర్ నేత్ర వైద్య నిపుణుడు, డాక్టర్ ప్రవళిక కంటి వైద్యులు,సుధాకర్ ఆప్టోమెట్రిస్ట్ ,రాజేష్ ఆప్టోమెట్రిస్ట్, రాము ఆప్టోమెట్రిస్ట్, వారి సహాయ సహకారంతో హిందూపురం సమీపం లోని సేవా మందిరంలో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలోవృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు కంటి పరీక్షలు, చెవి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటిలో వేసుకునే డ్రాప్స్వారికిఅవసరమైనమందులు అందజేశారు. అనంతరం సమాజ సేవకులుడాక్టర్వెంకటశివారెడ్డివిజయలక్ష్మిమాట్లాడుతూఆపరేషన్అవసరమైన వారికి వైద్యశిబిరంనిర్వాహకులువృద్ధులనుప్రత్యేకవాహనంలోతీసుకెళ్లిఆపరేషన్లు చేయిస్తామని,అనంతరంవృద్ధులను వృద్ధాశ్రమం తీసుకొస్తామని వారు తెలిపారు

అంగరంగా వైభవంగా నీలకంఠాపురంలో వినాయకచవితి వేడుకలు

- గణేష్ నిమజ్జనంలో దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి

మడకశిర,సెప్టెంబర్16,మనంన్యూస్: ఆధ్యాత్మిక కేంద్రంగా దినదిన అభివృద్ధి చెందుతున్న నీలకంఠాపురం దేవస్థానములలో వినాయక చవితి వేడుకలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా శ్రీ వినాయకుడికి ప్రత్యేక పూజలు జరిపి మహామంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. అనంతరం వినాయక చవితి రోజున దేవస్థానం ఆవరణంలో ప్రతిష్టించిన శ్రీ గణేష్ ప్రతిమను పల్లకిలో కూర్చుండబెట్టి దేవాలయం మాడ వీదుల్లో పల్లకిలో ప్రాకారోత్సవంలో భాగంగా భక్తులతో పాటు దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి పల్లకి మోసి ట్రాక్టర్‌లో కూర్చుండ బెట్టి ఊరేగింపుగా మేళా తాళాలతో భక్తజనం నడుమ ఘనంగా వినాయక నిమజ్జనంనిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానములు ప్రధాన అర్చకులు శ్రీనివాస్,నరేష్‌బట్టర్‌గ్రామస్తులు, చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

పెద్దసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

అనంతపురం, సెప్టెంబర్ 16, మనంన్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు కీర్తిశేషులు హాజీ మెహరునీసా 74వ జయంతి సందర్భంగా వారి భర్త నబి రసూల్, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానకార్యక్రమంచేసామన్నారు.ట్రస్ట్‌చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయమని, ఇవాళ దాదాపు 250మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రిజ్వానా, సుబ్రహ్మణ్యం, ఓబులపతి, కిష్టప్ప, రవికుమార్ మణిదీప్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమము

మంత్రి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

అనంతపురం, సెప్టెంబర్ 16 మనంన్యూస్ : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు టీఎం ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపింది. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆదేశాలతోబీసీయువతపెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమం చేపట్టింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు భవిష్యత్‌లో అలంకరించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు చక్రధర్ యాదవ్, అశ్వర్థ, తేజ, పురుషోత్తం, గిరి, బాలకృష్ణ, సంగాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కావాలి

అనంతపురం, సెప్టెంబర్ 16, మనంన్యూస్ : అనంతపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర సమితి సమావేశం నగర అధ్యక్షులు మంజునాథ్ అధ్యక్షతన నగర నిర్మాణ మహాసభలు నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుళాయి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణయ్య కుళ్లాయి స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగరంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి విద్యార్థి నాయకులకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీలల్లో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దుచేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి వాటిని కింద స్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేసే పద్ధతులలో దేశ స్వతంత్రం కోసం పోరాడిన నాయకుల భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో తీసేసి స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చంపిన సావర్కర్ చరిత్రను పాఠ్యాంశాల్లో తీసుకురావడానికి తప్పుబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా మంజునాథ్, ఉపాధ్యక్షులుగా రాధా, జ్యోతి, హరికృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిగా ఉమామహేష్, నగర ఉపాధ్యక్షులుగా తారక్, సమీర్, నగర కోశాధికారిగా నాని 19మంది కార్యవర్గ సభ్యులు 37కౌన్సిల్ సభ్యులతో నూతన కౌన్సిల్ ని ఎన్నుకునట్లు తెలిపారు.

- నగరంలో ఏఐఎస్ఎఫ్ సంఘం బలోపేతం కోసం కృషి చేయాలి
- విద్యా ప్రవేటికరణ కార్పొరేట్కరణ కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర నూతన కౌన్సిల్ ఎన్నిక
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

సామాజిక తనిఖీ ప్రజావేదిక
APSSAAT
Society For Social Audit Accountability And Transparency
Government of Andhrapradesh

బెలుగుప్ప సెప్టెంబర్ 16 మనంన్యూస్ : బెలుగుప్ప మండల ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై అధికారులు సోమవారం బహిరంగ చర్చ నిర్వహించారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణము నందు ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డ్వామా ఏపిడిసుధాకర్ రెడ్డి ఎంపీడీవో రామచంద్ర ఎస్ఆర్పి లక్ష్మీనారాయణ హాజరై గ్రామపంచాయతీల రికార్డులను పరిశీలించారు మండలంలోని 19 గ్రామపంచాయతీలో ఉపాధి నిధులతో 2023బి 24సంవత్సరం సంబంధించిన పనులకు సామాజిక తనిఖీ చేయడం జరిగింది క్షేత్రస్థాయిలో తనిఖీ బృందానికి దృష్టికి వచ్చిన సమస్యలను సామాజిక ప్రజా వేదికలో చదివి వినిపించడం జరిగింది 19 గ్రామ పంచాయతీల్లో 1122 పనులకుగాను7.38 కోట్ల ఖర్చు చేశారు సామాజిక సిబ్బంది తనిఖీలు నిర్వహించగా 60,87,769 రూపాయల అవినీతి జరిగినట్లు గుర్తించడం జరిగింది, ప్రజా వేదికలో గ్రామాల వారిగా అవినీతిని పరిశీలించిన అధికారులు మండల వ్యాప్తంగా 17,33,358 రూపాయలు రికవరికి ఆదేశించినట్లు తెలిపారు, ఇలాంటివి పునరువృతం కాకుండా అధికారులకు ఉపాధి హామీ సిబ్బందికి 1,04000 రూపాయలుఫైన్ కూడా విధించడం జరిగింది అధికారులు తెలిపిన వివరాల మేరకు బెలుగుప్ప మండలంలో బెలుగుప్ప, దుద్దేకుంట గ్రామాల్లో అత్యధికంగా అవినీతి జరిగినట్లు గుర్తించామని బెలుగుప్పలో హౌసింగ్ ఎక్కువ అవినీతి జరిగినట్లు , ఉపాధి హామీ పనుల్లో ఫారం ఫండ్ పనుల్లో ఎక్కువ తేడాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు, అలాగే దుద్దేకుంట గ్రామాల్లో మాస్టర్లలో సంతకాలు వేరియేషన్ ఉన్నాయని పనులు కూడా ఒకచోట మంజూరు చేసుకుని ఇంకోచోట పనులు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు, కొన్ని గ్రామాల్లో మొక్కలకు నాటి నాటామనే బిల్లులు చేసుకుని మొక్కలు లేకుండా ఉన్నాయని గుర్తించారు కొన్ని గ్రామాల్లో చేసిన పనుల కొలతలు కూడా చాలా వేరియేషన్ ఉన్నట్లు గుర్తించారు సామాజిక తనిఖీకి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు అందిస్తామని తెలిపారు. సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లో దండోరా వేయలేదని కొందరు లబ్ధిదారులు ఆరోపించారు, దుద్దేకుంట గ్రామంలో రికార్డులకు విరుద్ధంగా పనులు చేయడం గుర్తించామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ సుధాకర్ హౌసింగ్ఈ శివారెడ్డి ఉపాధి హామీ సిబ్బంది సర్పంచ్ సాలి భాయి , వైస్ ఎంపీపీ పుష్పావతి,టిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఈశ్వరప్ప, బిజెపి మండల కన్వీనర్ వన్నూరు స్వామి, ఉపాధి హామీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం సెప్టెంబర్ 16 మనం న్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు.మంత్రి సత్యకుమార్ తో కేకు కట్ చేయించి తినిపించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలోని ఎన్ డి ఎ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గుత్తి మండల ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏర్పాటుకు తీర్మానం

గుత్తి ,సెప్టెంబర్16,మనంన్యూస్: గుత్తి మండల ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏర్పాటుకు గుత్తి మండల విలేకరులు ఆర్ఎంబి బంగ్లాలో గుంతకల్ నియోజకవర్గం కార్యదర్శి శేఖర్ గౌడ్ అధ్యక్షతన నూతన ఏపీయూడబ్ల్యూజే కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గ కార్యదర్శి శేఖర్ గౌడ్, గుంతకల్ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ఉపాధ్యక్షుడు ఎల్లప్ప,పూర్ణచంద్రరావు, తన్నీరు శ్రీనివాసులు, రంగస్వామి, అయూబ్ భాష, ఎస్ మహబూబ్ బాషా, వసంత, బావి గడ్డ రామకృష్ణ, సునీల్ కుమార్, వీరాంజనేయులు, పూజారి నాగరాజు, రంగా, ఎస్ ఖాజా, పర్వతం శేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తనకల్లు,సెప్టెంబర్16(మనంన్యూస్):మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కూటమిలో భాగంగా గెలుపొందినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆసుపత్రిలో స్థానిక బీజేపీ నాయకులు సురేష్ గోపి, నరేష్ ఆధ్వర్యంలో సోమవారం రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకలు ఘనంగా నిర్వహించడంతోపాటు, మృధు స్వభావి పేదల కోసం పుట్టినటు వంటి వ్యక్తిగా అహర్నిశలు పేద ప్రజల కోసం తను చేస్తున్న సేవలకు స్ఫూర్తిదాయకంగా తీసుకొని మన జిల్లాలో వైద్య పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నటువంటి ఆయనకు ఘనంగా తెలియజేస్తూ ద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ కన్వీనర్ బాలాజీ, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నవీన్, బబ్లు, తెదేపా నాయకులు, చంద్రప్ప, వెంకటరమణ, నరసింహులు, ఓబులేసు, విశ్వనాథ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ఎన్‌డిఎ కార్యాలయం ప్రారంభం

ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం సెప్టెంబర్ 16 మనంన్యూస్ : సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ఎన్.డి.ఎ కార్యాలయాన్ని సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. తన జన్మదినం సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన జన్మదినం సందర్భంగా సత్తెన్న సేన స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు.రక్తదాన కార్యక్రమంలో వందల సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తమ తాత్కాలిక కార్యాలయంబదులుగాపూర్తిస్థాయికార్యాలయాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ కార్యాలయం ఎల్ల వేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నానన్నారు. అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తో పాటు తెలుగుదేశం,బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.మంత్రి సత్యకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కళ్యాణదుర్గం సెప్టెంబర్ 16 మనంన్యూస్: కళ్యాణదుర్గం పట్టణంలో ఈద్ మిలాద్-ఉన్-నబి అంటే ప్రవక్త జన్మదినం సందర్బంగా ముస్లిం సోదరులు జూలూస్ కళ్యాణదుర్గం పట్టణంలో పురవీధుల్లో శాంతి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ముస్లిం యువకులు చిన్నారులు

ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు

మహమ్మద్ ప్రవక్త వేడుకలుకు హాజరైన ముస్లిం సోదరులు

తనకళ్లు, సెప్టెంబర్16(మనంన్యూస్): మండల కేంద్రంలో ముస్లింలకు ఆరాధ్య దేవుడైన మహమ్మద్ ప్రవక్త అవతరించిన మరియు జన్మించిన రోజున పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలను మండలంలోని ముస్లిం సోదరులందరూ ఐక్యమత్యంగా కలుసుకుని జులూస్ శాంతి ర్యాలీలో పాల్గొని మండలంలోని పురవీధుల గుండా తిరిగి శాంతి ర్యాలీనిసోమవారం చేపట్టడం జరిగింది. ముస్లిం సోదరులు మాట్లాడుతూ::- సమస్త మానవాళికి మార్గ నిర్దేశం చేసినటువంటి మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజులు పురస్కరించుకొనిముస్లింసోదరులుప్రతిఏడాదివేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు,సమాజంలోభిన్నత్వంలో ఏకత్వంతో పాటు ప్రజలందరూ సంతోషంగా జీవించాలన్నదేమహమ్మద్ ప్రవక్త ముఖ్య కర్తవ్యం ముఖ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. మండలంలోని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంత్రి కుమారుడుపై దాడి చేసినవారిపై వెంటనే చర్య తీసుకోవాలి

ఆంధ్రప్రదేశ్ పిసిసి అధికార ప్రతినిధి ఇందాదుల్లా ఖాన్ రాష్ట్ర డిజిపికి ఒక లేఖ

కదిరి సెప్టెంబర్16, మనంన్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ నాయ కుడు నాయ శాఖ మంత్రి నసీం మహమ్మద్ ఫరూక్ కుమారుడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి నసీం మహమ్మద్ ఫిరోజ్ పై దాడి చేసిన వారి పై వెంటనే చర్య తీసుకోవాలని రాష్ట్ర డిజిపి కు ఒక లేఖ ద్వారా తెలిపినట్లు ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కే ఇమ్దాదుల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి కుమారుడుపై దాడి జరిగితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటివరకు చర్య తీసుకోకపోతే మామూలు ప్రజలపై దాడి జరిగితే ఏ విధంగా న్యాయం చేస్తారు తెలపాలని ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తూ అన్ని రాజకీయ పార్టీలు దీనిపై వెంటనే ఖండించాలనిఏపీరాష్ట్రకాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

పెనుకొండ బాబయ్య సన్నిధిలో గోరంట్ల సిఐ దంపతులు... ప్రత్యేక ప్రార్ధనలు

గోరంట్ల సెప్టెంబర్ 16 మనంన్యూస్ : పెనుకొండ పట్టణంలో వెలసిన బాబాఫక్రోద్దిన్ దర్గాలో సోమవారం ఈద్ మిలాద్ భక్తి,శ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగ ముస్లిం మత వ్యవస్థాపకుడైన మహమ్మద్ ప్రవక్త యొక్క గ్లాపికను దర్గా నిర్వాహకులు భక్తుల సందర్శనార్థం పెట్టారు. మిలాద్ ఉన్ నబీపర్వ దిన సందర్భంగా గోరంట్ల సిఐ బోయ శేఖర్ కుటుంబం పెనుకొండ బాబయ్య దర్గాను సందర్శించి మహమ్మద్ ప్రవక్త గ్లాపికను తిలకించి,ప్రార్ధనలు చేసారు,ఆ గ్లాపిక గురించి సిఐ శేఖర్ దంపతులకు దర్గా నిర్వాహకులు క్షుణ్ణంగ వివరించారు,ఇందులో భాగంగా సిఐ శేఖర్ తన భార్య,పిల్లలతో బాబాయ్య స్వామి దర్శనం చేసుకొన్నారు.

వాహనాల తనిఖీ

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఎస్సై వెంకటనారాయణ

అమడగూరు సెప్టెంబర్ 16 మనంన్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక రెవిన్యూ కార్యాలయం సమీపంలో ఎస్సై వెంకట నారాయణ సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటనారాయణ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ లు ధరించాలని వాహనదారులకు సూచించారు. వాహనదారులు ఇంటి నుంచి బయటకు రాగానే కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు.ఆటోలు, పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో తరలించరాదని అతివేగం ప్రమాదకరమని మద్యం సేవించి వాహనాలలో నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని చెప్పారు. పలు వాహనాలకు రికార్డులు చెక్ చేసారు.రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటనారాయణ తోపాటు, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సిబ్బంది భాస్కర్, విజయ్,భార్గవ్, పాల్గొన్నారు

ఆమడగూరు పశువైద్యాధికారిగా ధనుంజయ బాధ్యతలు స్వీకరణ

ఆమడగూరు, సెప్టెంబర్ 16 మనంన్యూస్ : ఆమడగూరు మండల పశు వైద్యాధికారిగా ధనుంజయ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆర్లగడ్డపశు వైద్యాధి కారిగాపనిచేస్తూబదిలీపై ఆమడగూరు పశువైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ధనుంజయ్ మాట్లా డుతూ మండలంలో పాడి ఆవులు,గొర్రెలు, మేకలు ఆరోగ్యంపై దృష్టిసారి స్తాన్నారు. రైతులకు అందు బాటులో ఉండి పాడి పరిశ్రమ, మూగజీవాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండల కేంద్రమైన ఆమడగూరుకు పశు వైద్యాధికారి గత రెండు సంవత్స రాలుగా ఇన్చార్జ్ అధికారులే విధులు నిర్వహిస్తున్నారు. పశువైద్యాధికారి సోమవారం బాధ్యతలు స్వీకరించడంతో పాడి రైతులు, గొర్రెల యజమానులు, తదితర రైతులు పశువైద్యాధికారి బాధ్యతలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే స్టేషన్‌కు బ్యాటరీ వెహికల్ అందించిన మంత్రి సత్యకుమార్

ధర్మవరం సెప్టెంబర్16 మనంన్యూస్ : దివ్యాంగుల సౌకర్యార్థం ధర్మవరం రైల్వే స్టేషన్ కు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ బ్యాటరీ వెహికల్ అందజేశారు.దివ్యాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సోమవారం తన జన్మదినం సందర్బంగా ధర్మవరం రైల్వే స్టేషన్ లో బ్యాటరీ వెహికల్ ను తన సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా మంత్రి సత్యకుమార్ వెహికల్ అందజేశారు.ఇందుకు దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సత్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.